# పొడుపుకథలు

## 1

పార్క్‌లోపచ్చికమీద కూచున్నారు విద్యార్థినులు. వారంతా తెలుగు మీడియంతో యెమ్మే చదువుతున్నారు. మెయిన్ తెలుగే, యెమ్మే కాగానే, తెలుగు నానుడిమీదా, పొడుపుకథల మీదా. వీథిభాగవతంమీదా, చిందూ పదమూ మీదా పరిశోధన చేయాలని పథకం వేసుకున్నారు.

లలిత మనంచదివిన పుస్తకాలకన్న యెక్కువ పుస్తకాలే చదివింది. ఇదీ అదీ అనిలేదు. అందిన తెలుగు పుస్తకమల్లా చదువుతుంది. వాళ్ల తండ్రివేపు, తెలుగు పండిట్స్ తెలుగు విద్వాన్స్ వున్నారు, అందుకని తెలుగు త్వరగా గ్రహిస్తుంది పొడుపుకథలు చాలా పోగుచేసింది. బేతాళ, పంచవింశతీ, విక్రమార్క చరితం తెలుగులోకి స్వేచ్ఛానువాదం చేసింది. లలితా! ఇవాళకాసిని పొడుపుకథలు విందాము. అన్నదినరోజ,

మీరు మొదలెట్టండి, నేను విప్పలేకపోతే నేను పొడుపు కథ పొడుస్తా. మీరు చెప్పాలి. చెప్పలేకపోతే మీరువేయాలి. అదీ పద్ధతి. " అన్నది లలిత.

వాళ్లు ఆరుగురు. పంజాబీడ్రెస్సు, చెపులకిరింగులూ.

చెప్పేస్తేనో? అనడిగింది గిరిజ.

మరొకటి నేనే వేయాలి, అన్నది లలిత

సరే, వేయి, అన్నారు.

సరిగా అర్ధంచేసుకుని జవాబివ్వాలి. విన డి సిగ్గులేని మొహానికి శృంగారమేది అంతానవ్వార " నవ్వు "అన్నారు. మూడుకళ్లూ, యేడుకాళ్లూ, నాల్గుచెవులూ పెద్దతాడు మెడకు, ఆతాడుచివర కనపడదు. కేకలేస్తే భూమి దద్దరిల్లుతుంది. కాలుదువ్వితే కులగిరులు కదులుతాయి, యేమిటది. అన్నది నవ్వుతూ.

అదేం పొడుపుకథా, సరిగా అర్థమేగాలేదు. ఆలోచించి చెప్తాం, మరోటి సులభంగా నున్నది పొడు. అన్నిది సరోజ,

తనకు తెలియదు, ఒకళ్లుచెపితే వినబుద్ధిగాదూ, యెవరు.

చప్పట్లుకొట్టి నవ్వి 'అల్లుడు ' అన్నారొక్కసారిగా.

లలితానవ్వింది చెప్పారుగా. మీలో ఒకరు వేయండి అన్నది.

ఇంతున్నదోలేదో యిల్లెక్కి పిండిగొడుతుంది. అని పొడిచిందిగిరిజ, కథలకామన్నకు వీపునమోకాళ్లు మిడద అన్నారు

' నుశిపురుగు ' అన్నది లలిత.

నువ్వు సులభమైనది పొడు, అన్నది సరస్వతి.

తోకలేనిపిట్ట తొంభై ఆమడ పోతుంది.

ఉత్తరంలే అందరికి తెలుసు, మరొకటి వేయి,

కాయిన్ కంటబడగానె కలకల నవ్వును. శూన్యహస్తం చూడగానే తారాపథాని కెగురును, యేమిటది ?

తల్లి, చాలామందికలాటి తల్లులే వుంటారులే. అని నవ్వి శ్యామల ' నేను పొడవనా? అన్నది.

కానీ మరి అడగాలా? అన్నారు మిగతావారు.

క్వాక్ క్వాక్ మనును. చెప్పుకీంద తేలలాగ వుండ మనును. తాను అఫ్జుల్‌ఖాను ననుకోమను. శివాజీని గెల్చి ననుకొను.

అది అత్తగారు, చాలామంది అత్తగార్లంతేలే. అని అంతా నవ్వారు.

• కరక్టుగా చెప్పారు. మీలో యెవరన్నా వేస్తారా నే వేయనా? అన్నది విమల.

నువ్వుండు, నువ్వు మరొకటి సులభమైనది వేయి లలితా? అన్నారు.

తన ప్రే యెటన్నా పారిపోతుందేమోనని కుయ్ కుయ్ మంటూ యేదో ఆపదలో వున్నట్టు మాట్లాడేపాశిణి.

ఆహాహా! బావగారు. వాడి అనుజుడు దబ్బందిస్తూ, కబురందగానే సిరికిన్ చెప్పడులాగా వస్తాడు. విక్రముడు తన అగ్రజుని కిచ్చినట్లు భువనత్రియం యిస్తాడు. మోస్టాఫ్‌ది బావగార్లంతేలే. మరోటీ? ప్రోత్సాహ మిచ్చారు.

ముక్కుపిండి, నెత్తినమొట్టి డబ్బునొల్లుకుపోతూ సలహాలు అనర్గళంగా మొహాన పారేసే. అంటున్నది లలిత.

"అదీ తెలుసు తమ్ముడు రూసీ దేశభక్తుడు"

మానులో మానుబుట్టె మాను చక్రింబుట్టె.

"అది పాపాయిలే అనేశారు."

ఈమాటువీళ్ళను ఆలోచించేట్టుచేయాలి అనుకున్నదిలలిత

అవసరాని కాదుకోక ఆరోగ్యంగావుండగా చూసివచ్చే బంధువు నేమనాలి.

చెప్పలేక పోయారు. ఆలోచిస్తు చూస్తున్నారు.

చచ్చిన వారికి సమారాధన చేసేవారెవరు?

రీచువల్సు పేరుపెట్టి డబ్బు గుంజేదెవరు ?

చెప్పలేకవిసుక్కున్నారు స్నేహితురాళ్ళు సహాధ్యాయులూనూ, నీ పొడుపు కథలు యక్షప్రశ్నలలాగా వున్నాయి, పొడుపుకథలే వేయాలి అన్నారు,

సరే ఇంటివెనకాల యింగువచెట్టు యెంతకోసినా గుప్పెడు గాదు

అదా? పొగ అన్నారు వుత్సాహంగా

ఇంతింతై అలివికానిదై యింటింట్లో పెరిగిపోయే దేమి?

" జనాభా "

కిట కిట పలుపులు కిటారితలుపులు వేస్తే చప్పుడుగావు.

" కనురెప్పలు "

అంతటితో పూరుకోదు, అదే ఆనంద మిస్తుంది.

" లైసెన్సు. "

ఒకడిని నేలకూల్చు

పీట

ఒకడిని చేరవేశా

తలుపు

దాచినసూ దాగనునేనూ, వల్కినసూ నమ్మరునన్నూ ఓడినసూ నవ్వనునేను, నే నెవరు ?

' సత్యం '

' తన్నుకు వచ్చినట్టుండేది '
తనను తాను పొగడు కొనుట
పూలదండవేసి పూలవల్లకినెక్కి అంటున్నాది
వుద్యోగం లేవోయ్. మదుపుపెట్టాడు.
తలా కాళ్ళూ లేని పనివానిని తెచ్చాడు మానాన్న.
చొక్క.
కథలెల్ల వ్యథలాయె గంగతల పుండాయె.
కొకరవండు.

వంకర టింకరగొ వానితమ్ముడు అ. నల్లగుడ్ల అంటున్నది అలిత.

"అవీ, పొంటికొమ్ము, అల్లం, మిరియాలు, మేకాలే"

వెంటవచ్చె దెవరు. వెంటనంటేదేది: వెంటవిడువనిదేది. తనకు రక్షణయేది. తాను మారనిదేది :

తక్కినవాళ్లు చూస్తున్నారు.
వీంత కల్గునదేది, విధము తెల్పునదేది :
పొంచి వుండేదేది. పొరలు వేయునదేది : 
చెప్పలేక వెనక్కు రాస్తావేపు చూశారు.
మిన్నంటుతానేను, మిగులు లేనేలేను
మిన్ను విరిగినసైన మీదబడనీను,
అంటువ్యాధినేను, అరికట్టలేరు.
వింటున్నారు సహాధ్యాయులు,'

5236

తనలోనె వుంటాను తనకతికి వుంటాము.

పెక్కురకములనేను పెరటిలో వుంటాను.

వింటున్నారు టైమ్ చూసుకుంటున్నారు.

మింటనంటేదేది మింగుడు పడనిదేది

చాల్లే లలితా కవిత్వం అల్లుతున్నావు, అవి పొడుపుకథలా? నీ సాధనా పరిషత్తులోనివి అవి. పోలీసులు చూస్తున్నారుమనల్ని విద్రోహు లనుకుంటున్నారేమో. పోదాంరా, లే అని లేవదీశారు. బీచీలోపార్కు వల్చబడిందని గమనించారు. పరుగెత్తుకెళ్లి బస్ అందు కున్నారు.

— (౦) —

# కాన్సర్

## 1

పెళ్లినిగురించి మీఅభిప్రాయ మేమిటి? 'తాలాక్ తాలాక్! అనే గొంతుక లెక్కువయాయి. పెండింగ్‌లో వున్న విశాక యింకా కొత్తడై వోర్సులు కోర్టులో జొరబడుతున్నాయి. యే మనుకోవాలి? అన్నాడు శరభయ్య. భారతీయ సంస్కృతి పడిపోతున్నదను కోవాలా? అని రెట్టించాడు.

మీ పింతల్లికెలా వున్నది? హాస్పటల్లో చేర్పించక తప్పింది కాదని కంటతడి పెట్టితిరే. శస్త్రచికిత్స తప్పదనాథ రని శోకిస్తిరి. అసలువ్యాధిపేరు చెప్పగలిగారా? యేమిటొన్న